సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సోమవారం, ఫిబ్రవరి 03 2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు


# రాజకీయ రంగుమారనున్న జీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్

- నేడే జిఎంసిలో స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నిక
- వైకాపా నేతల నిరాదరణే పార్టీ మార్పుకు కారణమా?
- 10 నుండి 24 కు పెరిగిన కూటమి బలం...
- కూటమి కరుణ కోసం మరికొందరు కార్పొరేటర్లు
- ఓటింగ్లో సైలెంట్ అవ్వండి న్యాయం చేస్తాం: టిడిపి
- సీట్లు ఇచ్చి గెలిపించుకున్నాం పార్టీ మారొద్దు : వైసిపి


జి ఎం సి కౌన్సిల్ ఎన్నికలు రాజకీయం రసవత్తరంగా మారింది. కొంతమంది వైసీపీ కార్పొరేటర్లు తెదేపా ప్యానెల్ ను బలపరచడంతో కౌన్సిల్ ఎన్నికలు తెదేపా బలం పెరిగింది. కూటమి సభ్యుల బలం 10 నుంచి 24కు. పెరిగింది. కొంతమంది వైకాపా కార్పొరేటర్లు నేడు జరగనున్న కౌన్సిల్ ఎన్నికలో సైలెంట్ గా ఉండాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వైకాపా కార్పొరేటర్ల పై తెదేపా నేతలు చేస్తున్న వత్తిడే ఇందుకు కారణం అంటున్నారు. వైసిపి నేతల ఒంటెద్దు పోకడల వల్లే ఆ పార్టీ కార్పొరేటర్లు కొందరు కూటమి వైపు మొగ్గు చూపుతున్నట్ల తెలుస్తోంది. ఉత్కంఠ గా సాగే ఈ ఎన్నికలో తెదేపా స్టాండింగ్ కౌన్సిల్లో స్వాధీనం చేసుకునే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు పరిశీలకు భావిస్తున్నారు. ఓటింగ్ లో పాల్గొనే విషయంలో తర్జన భర్జన పడుతున్న కొంతమంది వైకాపా కార్పొరేటర్లకు తెదేపా నేతలు ఓటింగ్లో సైలెంట్ గా ఉండాలని ఇప్పటికే సీక్రెట్ సందేశాలు పంపినట్లు తెలిసింది.నేటి జరగబోయే సీక్రెట్ ఎన్నికకు కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.. రసవత్తరంగా నేడు జరగబోయే ఎన్నిక ఎలా ఉంటుందో ఇరు పార్టీ ల నేతలు ఉత్కంఠ గా ఎదురుచూస్తున్నారు.....

వార్త 3 లో...









# కె.ఎల్ యూనివర్సిటీ పై సిబిఐ పంజా

- విస్తృతంగా తనిఖీలు
- పదిమంది అరెస్టు
- సంచలనం సృష్టిస్తున్న నాక్ రేటింగ్ ముడుపుల వ్యవహారం
- రూ.37 లక్షల నగదు, 6 లాప్ టాప్ లు స్వాధీనం
- గుర్తింపు కోసం నాక్ బృందానికి లంచాలు
- కేఎల్ యూనివర్సిటీకి మాయని మచ్చే..!




3లో...


శ్లో॥ ధనాని భూమౌ పశవశ్చ గోష్ఠే నారీ గృహద్వారి జనః శ్మశానే।
దేహశ్చితాయాం పరలోకమార్గే కర్మానుగో గచ్ఛతి జీవ ఏకః॥
ఆహ్వానము



గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి నందుగల
భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం లో
ది. 3-2-2025 సోమవారం ఘనముగా నిర్వహిస్తున్న
19వ వార్షికోత్సవమహోత్సవము
ఉదయం 5-15 గంటలకు కాకడ హారతి
ఉదయం 6-00 గంటలకు పాలాభిషేకము
ఉదయం 8-00 గంటలకు బాబావారికి అన్నాభిషేకము
ఉదయం 9-00 గంటల నుండి ప్రత్యేక పూజలు జరుగును.
ఉదయం 10-00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమములు కలవు.
ఇందులో భాగంగా సినీ సంగీత గాయనీ గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ షో కళాకారులచే హాస్యవల్లరి, డూప్ స్టార్స్, మ్యాజిక్ షో ఇంకా సాంస్కృతిక కార్యక్రమాలు కలవు.
కావున, తామెల్లరూ విచ్చేసి స్వామివారిసేవలో పాల్గొని బాబావారి కృపకు పాత్రులు కాగలరని మనవి చేస్తూ...
దక్షిణ షిర్డీగా పేరుగాంచిన పెదవడ్లపూడి సాయినాధుని సేవించి బాబా కృపకు పాత్రులు కండి
అన్నదానం : ఉదయం 8-00 గంటల నుండి
మీ
పాతూరి నాగభూషణం
ఆలయ కమిటి చైర్మన్
మాజీ చైర్మన్, గుంటూరు జిల్లా పరిషత్

# బడ్జెట్ వ్యతిరేకిస్తూ ఈనెల 5న నిరసనలు

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్



**గుంటూరు మేజర్ న్యూస్:**

ఊహించినట్లే కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నదని, దివాలా తీస్తున్న వ్యవసాయరంగాన్ని కాపాడే విధంగా లేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ రైతులు ఆశించిన విధంగా కేంద్ర బడ్జెట్ లేదన్నారు. మద్దతు ధరలు గ్యారెంటీ చట్టంపై ఎటువంటి హామీ ఇవ్వకపోవడం రైతులను మోసగించడమేనని అన్నారు.ఎరువులు సబ్సిడీ మరింతగా పెంచాల్సి ఉందన్నారు. ఉత్పత్తి ఖర్చులు పెరిగి అన్నదాతలు అప్పుల పాలే ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు. వ్యవసాయ ఇన్ పుట్స్ ధరల తగ్గింపుపై ఎటువంటి ప్రతిపాదనలు లేవన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నామమాత్రపు కేటాయింపుల వలన ప్రయోజనం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేసిన మోడీ ప్రభుత్వం వ్యవసాయ నష్టాల్లో ఉన్న రైతు రుణమాఫీకి ఎటువంటి హామీ ఇవ్వకపోవడం దారుణమన్నారు.ప్రకృతి వ్యవసాయ వైపు కోటి మంది రైతులు మళ్ళిస్తామంటూ గొప్పలు చెప్పిన కేంద్రం బడ్జెట్లో మాత్రం 616 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది అన్నారు పిఎం కిసాన్ సమ్మన్ ఉసేత్తలేదు అన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీల కొరత నివారణ కోసం ఏ విధమైన ప్రతిపాదన బడ్జెట్లో లేదన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు సార్లు చట్టాలు ప్రైవేటు మార్కెట్ కోసం ఇచ్చేలా ఉన్నది అన్నారు రైతు ఉత్పత్తి వ్యవస్థను ప్రోత్సహిస్తామంటూ చెబుతూ నిధులు కేటాయించలేద న్నారు కల్తీ, నకిలీ విత్తనాలు అరికట్టే విధంగా నాణ్యమైన విత్తనాలు దొరికే విధంగా పరిష్కారం చూపించలేదన్నారు రైతులు విత్తనాలు కొనే రైతులు మీద వ్యక్తుల కంపెనీల దోపిడిని అరికట్టే దోపటికి ప్రత్యామ్నాయ మార్గాలు చెప్పలేదన్నారు. ప్రత్యేక మార్గాలు ఈ బడ్జెట్లో తెలప లేదన్నారు.వ్యవసాయ రంగానికి కేవలం లక్ష 71 వేల కోట్లు మాత్రమే కేటాయింపులు చేయడం వలన వ్యవసాయ రంగానికి పెద్దగా మేలు జరగద న్నారు. కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు వ్యవసాయ రంగా నికి కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కూడా దెబ్బతీసే విధంగా ఈ బడ్జెట్ ఉన్నది. ఈ బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే బడ్జెట్ ఈ బడ్జెట్ దీనిని వ్యతిరు ఈనెల 5వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయాలని ఆల్ ఇండియా కిసాన్ సభ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. దీంట్లో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో రైతులు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు తో పాటు కార్మిక సంఘాలు ఈ కార్యక్రమాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అంబటి



**పెదకాకాని మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని తంగళ్ళమూడి గ్రామ మాజీ సర్పంచ్ బద్దిపూడి రమేష్ తండ్రి ఆదివారం స్వర్గస్తులైనారు.పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ విచ్చేసి భౌతిక కాయానికి నివాళులర్పించి, మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ తొల్లిమిల్లి శ్రీనివాసరావు, వైసీపీ సీనియర్ నాయకులు గొల్ల జోసెఫ్,మురళీమోహన్ రెడ్డి, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

# శరణాలయంలో అన్నదానం



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి -తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో తాడేపల్లి టీడీపీ రూరల్ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని పెనుమాకకు చెందిన తెలుగు యువత నాయకులు కొల్లి సురేష్ ఆధ్వర్యంలో బాలబాలికలకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను చిన్నారులు, నాయకులు కట్ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కొమ్మారెడ్డి కిరణ్ తాడేపల్లి మండలం తో పాటు నియోజకవర్గంలో టీడీపీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురి మన్ననలు పొందారున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖరరెడ్డి, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వేమూరు మైనర్ బాబు, టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి నల్లిబోయిన శ్రీనివాసరావు, నాయకులు కళ్ళం గోవిందరెడ్డి, తురకా నరేష్, తెలుగు మహిళా నాయకురాలు అనూష, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో డబల్ ఇంజన్ సర్కార్ వైఫల్యం

- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**గుంటూరు మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు రిక్త హస్తాలు చూపాయని డబల్ ఇంజన్ సర్కార్ వైఫల్యం చెందిందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్టంలో రావలసిన ప్రయోజనా లేవి ప్రకటించలేదని, నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యతను ఇవ్వలేదని, జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి కేంద్రం పూర్తిగా నిధులను అందిస్తానని పేర్కొన్న పోలవరం ఎత్తును 45.72నుండి 41.15 కు తగ్గించి బహుళార్థ ప్రాజెక్టును బ్యారేజ్ గా మార్చినారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గురజాడను గుర్తు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మరిచి పోయిందన్నారు. బీహార్, ఢిల్లీ ఎన్నికల ప్రచార అస్త్రంగా కేంద్ర బడ్జెట్ ను రూపొందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రభుత్వ రంగంలో ఒక్క భారీ ప్రాజెక్టును ప్రకటించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ముగ్గురు కేంద్రమంత్రులు 25 పార్లమెంట్ సభ్యులు ,45 సంవత్సరాల అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురాకపోవడం విచారకరమన్నారు. రాజకీయ అవినీతితో కేంద్రంతో పోరాడే శక్తిని కోల్పోతున్నామన్నారు. కార్పొరేట్ శక్తులు బలోపేతం కావటానికి, ఆర్థిక అసమానతలు మరింత పెరగడానికి కేంద్ర బడ్జెట్ తోడ్పడుతుందని ,కేంద్ర ప్రభుత్వం రాజకీయ అవసరాలను తీర్చుకోవడానికి కేంద్ర బడ్జెట్ ను వినియోగిస్తుందని విమర్శించారు. పరోక్ష పన్నులను పెంచుతూ, ప్రత్యక్ష పన్నులను తగ్గిస్తూ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడానికి దోహదపడుతుందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి ఎలాంటి గ్రాంట్ ప్రకటించలేదని, ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన ప్రాంతాలకీ నిధులు కేటాయించ లేదన్నారు. వేతన జీవులకు 12 లక్షల వరకు ఆదాయ పన్ను పూర్తిగా మినహాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు విద్య వైజ్ఞానిక రంగాల్లో రాణించాలి

- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి



**గుంటూరు మేజర్ న్యూస్ :**

విద్యార్థులు చిన్ననాటి నుండే విద్యతోపాటు విద్య వైజ్ఞానిక రంగాలలో రాణించా లని ఇందుకు ఆయా పాఠశాలల నిర్వహకులు ప్రోత్సహించాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ నజీర్ అహ్మద్ అన్నారు. పాత గుంటూరు కన్నా స్కూల్లో రెండో రోజు ఆల్ రౌండ్ టాలెంట్ ఎగ్జిబిషన్ -2025 ను ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కన్నా విద్యా సంస్థల చైర్మన్ కన్నా మాస్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షేక్ నజీర్ అహ్మద్ ఎమ్మెల్యే తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల మేధాశక్తికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్స్ విద్యార్థి దశ నుండే నేర్చుకోవడం భవిష్యత్ తరాలకు చెరగని ముద్ర వేస్తుందని పేర్కొన్నారు. గుంటూరులో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు పేద బడుగు బలహీన విద్యార్థులు సైతం తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్న గొప్ప వ్యక్తి కన్నా మాస్టర్ అని కొనియాడారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ కే శ్రీదేవి, ఇంచార్జ్ హెచ్ఎం రక్తకుమారి, ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ రంగు మారనున్న జిఎంసి స్టాండింగ్ కౌన్సిల్...!

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:**

గుంటూరు నగరపాలక సంస్థలో స్టాండింగ్ కమిటీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. అధికార వైకాపా. వివక్ష కూటమి మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటీ నెలకొంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మేయర్ వలన ఇబ్బంది పడినవారు, మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ వలన, అలాగే ఇంకొందరు పార్టీ నేతలు వలన నష్టపోయిన వారు, మోసపోయిన వారు, ఇబ్బంది పడినవారు, అభివృద్ధికి దూరంగా ఉన్న వారందరూ పార్టీ మారే ఆలోచనలో పడ్డారు. పార్టీ మారిన వారికి ఈ ఐదేళ్ల కాలం కలిసి వస్తుందన్న ఆలోచనలో ఉన్నారు. సోమవారం స్టాండింగ్ కమిటీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో అధికార వైకాపా కార్పొరేటర్లు కూటమివైపు మొగ్గ మాపుతుండడంతో పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఈ పరిణామాలు కూటమికి కలిసి వస్తున్నాయి. కూటమి అభ్యర్థులు గెలుపు నల్లేరు మీద నావేనని ప్రచారం చేసుకుంటున్నారు. ఆదిపత్యం తనదే గెలుపు తమదే జిఎంసి తమదేనని బహిరంగం గానే పార్టీ నేతలు ప్రకటించుకుంటున్నారు. వైసీపీ కార్పొరేటర్ లు తెదేపాలో చేరడంతో వైకాపా నేతలు ఖంగుతిన్నారు. పరిస్థితి చేయి దాటిపోతోందన్న ఆందోళనతో ఆ పార్టీ జిల్లా, నగర నాయకులు తమ కార్పొరేటర్లను శిబిరాలకు తరలించారు. అయినప్పటికీ ఆదివారం రాత్రికి కొందరు కార్పొరేటర్ లకు సందేశాలు పంపిన టిడిపి నేతలు ఎన్నికల్లో పాల్గొనకుండా కామ్ గా ఉండిపోవాలని ఆ తర్వాత న్యాయం చేస్తామని సూచించినట్లుగా విశ్వసనీయ సమాచారం.



### 10 నుండి 24 కు పెరిగిన కూటమి బలం...

2021లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో గుంటూ రులోని 57 డివిజన్లకుగాను 47 స్థానాలను వైకాపా గెలు చుకుని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. తెదేపా 8 జనసేన 2 డివిజన్లలో విజయం సాదించాయి. కొంతకాలం తరువాత వైరాపా కార్పొరేటర్ కృష్ణా రెడ్డి చనిపోవడం తో ఆ డివిజన్లో తిరిగి ఎన్నిక నిర్వహిం చలేదు. దీంతో కౌన్సిల్లో వైకాపా బలం తీరు తగ్గింది. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆ తరువాత వైకాపా నుండి 14 మంది కూటమి ప్రభుత్వంలో చేరారు. దీంతో కౌన్సిల్లో కూటమి 24కు పెది గింది. వైకాపా బలం 32వ పడిపోయింది. మరికొందరు. కార్పొరేటర్లు కూటమిలో చేరేందుకు తహతహలామతున్నారు. ఇరు పార్టీలలో కార్పొరేటర్లు చేజారిపోకుండా ఉండేందుకు శిబిరాలకు తరలించామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.సోమవారం జరగనున్న ఎన్నికల్లో స్టాండింగ్ కమిటీ సభ్యులను గెలుచుకుని సత్తా చాటాలని కూటమి కృతని శ్చయంతో ఉన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల బరిలో 11 మందే అధికార వైకాపా నుంచి ఆరుగురు కూటమి నుండి ఐదుగురు ఉన్నారు. ఇది పార్టీ రహిత ఎన్నిక. పోలైన ఓట్లలో 50 శాతం పైగా వచ్చినవారు గెలిచినట్టు లెక్క. తమ పార్టీ నుంచి కొంత మంది చేజారే అవకాశం ఉందని గ్రహించిన వైకాపా, తెదేపా నాయకులు క్యాంపు రాజకీయాలతో జగ్రత్తలు తీసుకుంటున్నారు.

### రహస్య ప్రాంతానికి ప్రాంతానికి జిఎంసి కార్పొరేటర్లు..

స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో గురువారం సాయంత్రం వైకాపా ఇచ్చారేటర్లను మహా తాగాంధీ న్యూ ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి ఓ ట్రావెల్ బస్సులో రహస్య ప్రాంతానికి తరచించారు. అలాగే తెదేపా నేత, తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ సైతం క్యాంపు రాజకీయాలతో బిజీ గా ఉన్నారు. సోమవారం వరకు వీరెవరూ స్థానికంగా ఉండరు. సోమవారం నేరుగా ఓటింగ్ కు వస్తారని చెబుతున్నారు.

### ఓటింగ్ లో సైలెంట్ అవ్వండి న్యాయం చేస్తాం: టిడిపి

నగరపాలక సంస్థ కమిషనర్ పై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఎన్నిక తెరమీదకు వచ్చింది. ఇదే అదునుగా కూటమి ప్రభుత్వం పావులు కలుపుతోంది. నగర పాలక సంస్థలో మేయర్ ను పక్కనపెట్టి అధికార యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకుని అతి కొద్ది మంది కార్పొరేటర్లు అధికారం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తమ చేతిలో ఉందన్న ధైర్యంతో కూటమి నేతలు ముందుకు సాగుతున్నారు. అవకాశం ఉన్న మేరకు ఐదు లక్షల మొదలుకొని 15 లక్షల వరకు కార్పొరేటర్లకు సర్దుబాటు చేసి పార్టీలోకి తీసుకున్నారన్న ఆరోపణలను వైసిపి చేస్తోంది.కాదంటే ప్రమాణాలు చేయాలని వైసీపీ నేతలు పట్టుబట్టారు. వైసిపి హయాంలో పార్టీ మారిన నాయకులకు తమరేం చేశారో అదే మేము చేశామంటూ టిడిపి నేతలు ప్రతి సవాల్ విసిరారు. వైసీపీ నేతలు సైతం ప్రమాణం చేయాలంటూ కేంద్రమంత్రి పట్టుబట్టారు.

క్యాంపు రాజకీయాలు జరుగుతున్నప్పటికీ పార్టీ మారకపోయినా పర్వాలేదు కామ్ గా ఉండండి మీకు న్యాయం చేస్తామనే సంకేతాలను ఆదివారం రాత్రి పంపించారు.

### సీట్లు ఇచ్చి గెలిపించుకున్నాం పార్టీ మారొద్దు: వైసిపి

రాష్ట్రం కష్ట కాలంలో ఉన్నప్పుడు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి శ్రమకోర్చి అట్టడుగు వర్గాల వారికీ అర్హతలతో పని లేకుండా కార్పొరేటర్లుగా సీట్లు ఇచ్చి గెలిపించుకున్నామని , ఇటువంటి కష్ట కాలంలో పార్టీ మారడం సమంజసం కాదని వైసిపి నేతలు కార్పొరేటర్లను బ్రతిమాలుతున్నారు. క్యాంపు రాజకీయాలతో బుజ్జగిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తమను ఇబ్బంది పెట్టిన తీరును ఇదే అవకాశం గా తీసుకున్న కొందరు కార్పొరేటర్లు ఎన్నాళ్లపాటు తమ దాచుకున్న బాధలను ఆవేదనను ఈ సందర్భంగా వెలగక్కుతున్నారు. ఇలా చెప్పిన వారు కొందరు పార్టీ నుండి వెళ్లిపోవడం కూడా జరిగింది. నగరాన్ని ఏలుతున్న ఇద్దరు ముగ్గురు నాయకులు తమను తీవ్రంగా వేధింపులు గురి చేశారని ఇబ్బంది పెట్టారని నష్టపరిచారని అభివృద్ధి అంశంలో వెనకకు నెట్టారని, కన్నీళ్లు పెట్టుకున్న కనికరించలేదని బాధిత కార్పొరేటర్ లను పలకరించిన విలేకరులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్టీలో ఉండి చేసేదేమీ లేదని పార్టీ మారక తప్పని పరిస్థితి ఉందని, భవిష్యత్తులో తమకు ఎదుగుదల లేకపోయినా ఆత్మ అభిమానం ముఖ్యమని చెప్పుకొచ్చారు.

---

# కె.ఎల్ యూనివర్సిటీ పై సిబిఐ పంజా

**ఇంజనీరింగ్ విద్యలో ప్రత్యేక గుర్తింపు పొందిన వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీపై సి.బి.ఐ అధికారులు పంజా విసిరారు. పలుచోట్ల విస్తృత తనిఖీలు చేసి యూనివర్సిటీ విసితో సహా పదిమందిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విద్యా ప్రమాణాలను పెంచుకోవాల్సిన కేఎల్ యూనివర్సిటీ నాక్ రేటింగ్ కోసం అధికారులకు లక్షల రూపాయల లంచాలు ఇచ్చినట్లు సిబిఐ గుర్తించినట్లు తెలుస్తోంది.విద్యా సంస్థలు ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు అరెస్ట్ కావటం కేఎల్ యూనివర్సిటీ పై మాయని మచ్చ పడింది. రేటింగ్ ప్రమాణాలు పెంచుకోవడం కోసం ఇలాంటి వక్రమార్గాలను ఎంచుకోవటం విద్యా ప్రమాణాలను ఎంత స్థాయికి దిగజారుస్తున్నారో ఇట్టే అవగతమవుతోంది.. కేఎల్ యూనివర్సిటీ చరిత్రలో ఇదో మాయని మచ్చే...**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

గుంటూరులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు మెరుపుదాడికి దిగారు. గుంటూరులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు మెరుపుదాడికి దిగారు. ఇందులో భాగంగా.. కోనేరు లక్ష్మయ్య యూనివర్శిటీ (కే.ఎల్.యూ)లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో.. మెరుగైన నాక్ రేటింగ్స్ కోసం లక్షల రూపాయలు ముడుపులు ఇచ్చినట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంద అవును... గుంటూరులో కే.ఎల్.యూనివర్శిటీపై సీబీఐ అధికారులు మెరుపుదాడికి దిగారు. నాక్ కు లక్షల రుపాయల మేర ముడుపులు ఇచ్చారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు చేపట్టగా.. అవి రుజువైనట్లు తెలుస్తోంది. దీంతో... కేఎల్ యూనివర్శిటీ వీసీ జీవీ సారథి వర్మను అధికారులు అరెస్ట్ చేశారని అంటున్నారు. ఈ క్రమంలో గుంటూరుతో పాటు దేశవ్యాప్తంగా పలు ఉన్నత విద్యాసంస్థలపై ఏకకాలంలో ఈ దాడులు కొనసాగాయి. దీనికోసం దాదాపు 15 కు సీబీఐ అధికారుల టీమ్స్ రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు. ఈ ముడుపులు అందుకున్నట్లు చెబుతున్న నాక్ టీమ్ సభ్యులపైనా సీబీఐ చర్యలకు ఉపక్రమించినట్లు చెబుతున్నారు. కాగా.. గుంటూరులోని వడ్డేశ్వరంలో కేఎల్ యూనివర్శిటీ ఉంది. దీనికి బెస్ట్ అక్రిడేషన్ రేటింగ్ కోసం లంచం ఇచ్చారంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో ఆ ఫిర్యాదులకు సంబంధించి కొన్ని సాక్ష్యాలు తమ చేతికి చిక్కడంతో సీబీఐ అధికారులు మెరుపుదాడులకు దిగారని అంటున్నారు. ఈ క్రమంలో గుంటూరుతో పాటు విజయవాడ, బెంగళూరు, చెన్నై, భోపాల్, బిలాస్ పూర్, న్యూఢిల్లీ సహా దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో... యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జీవీ సారథి వర్మతో పాటు మరో 10 మందిని అరెస్ట్ చేయగా.. మరో 14 మందిపై కేసు నమోదు చేసినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. సుమారు 37 లక్షల రూపాయల నగదుతో పాటు ఆరు ల్యాప్ టాప్ లు, ఒక ఐఫోన్ 16ప్రో ఫోన్, ఒక బంగారు నాణెం, అమెరికన్ టూరిస్టర్ ట్రాలీ బ్యాగ్ ను సీజ్ చేసినట్లు తెలుస్తోంది.

### - జైలుకు నిందితుల తరలింపు

గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయానికి 'ఏ ౦౦' గుర్తింపు పొందేందుకు న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చిన వ్యవహారంలో పలువురిని సీబీఐ అరెస్ట్ చేసి జైలుకు తరలించింది. న్యాక్ పరిశీలన బృందానికి బంగారు నాణేలు, నగదు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు లంచంగా ఇచ్చినట్లు ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ గుర్తించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిందితులుగా ఉన్న జేపీ సారథి వర్మ, కోనేరు రాజా, ఎ.రామకృష్ణతో పాటు న్యాక్ పరిశీలన కమిటీ ఛైర్మన్ సమరేంద్రనాథ్ సాహా, పలువురు కమిటీ సభ్యులను సీబీఐ అరెస్ట్ చేసి ఆదివారం విజయవాడ జిల్లా జైలుకు. తరలించారు.

### - రూ. 37 లక్షల నగదు, 6 లాప్ ట్యాప్ల స్వాధీనం

రేటింగ్ కోసం న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చిన ఆ సంస్థ యాజమాన్యం పైన, తీసుకున్న న్యాక్ సభ్యుల పైన సిబిఐ కేసు నమోదు చేసింది. మొత్తం 14 మందిని నిందితులుగా నమోదు చేశారు. కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్(కేఎల్ఈఎఫ్) వైస్ ఛాన్సలర్ జి పార్థసారధి వర్మ, వైస్ ప్రెసిడెంట్ కోనేరు హరీన్, డైరెక్టర్ ఏ రామకృష్ణ, న్యాక్ ఇన్స్పెక్షన్ కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్,సహా సభ్యులు రాజీవ్ సిజారియా, డి గోపాల్ రాజేష్ సింగ్, మానస్ కుమార్ మిశ్రా, గాయత్రి దేవరాజ, బులు మహారాణాలను అరెస్టు చేసి విచారిస్తున్నారు. లంచం గా ఇచ్చిన రూ. 37 లక్షల నగదు, 6 ల్యాప్ టాప్ లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీరితోపాటు కే ఎల్ ఈ ఎఫ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, న్యాక్ కమిటీ అడ్వైజర్లు ఎం మంజునాథరావు, ఎస్ సోమ సుందర్, కమిటీ సభ్యులు ఎం హనుమంతప్ప, డి గోపాల్ పైన సిబిఐ కేసు నమోదు చేసింది. కేఎల్ యూ యాజమాన్య ప్రతినిధులతో పాటు దేశంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు ప్రొఫెసర్లు ఇందులో ఉండడం దేశవ్యాప్తంగా సంచలనాన్ని రేకెత్తించింది. విశాఖపట్నం, ఢిల్లీ నుంచి వచ్చిన సిబిఐ బృందాలు శనివారం ఉదయం విజయవాడ గవర్నర్ పేటలోని కేఎల్ యూ పరిపాలనా భవనంతో పాటు వడ్డేశ్వరంలోని క్యాంపస్ లో సోదాలు నిర్వహించాయి. న్యాక్ బృందం గత మూడు రోజులుగా వడ్డేశ్వరంలోని కేఎల్ యూ ప్రమాణాలను పరిశీలించింది. న్యాక్ రేటింగ్ కోసం యూనివర్సిటీ యాజమాన్యం నగదు, బంగారం, ల్యాప్ టాప్ లు, సెల్ ఫోన్ల రూపంలో న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చింది. ఈ విషయమై సిబిఐ కి ఫిర్యాదులు అందడంతో హుటాహుటిన హుటిన రంగంలోకి దిగి కేసులు నమోదు చేసింది. విశాఖపట్నం, ఢిల్లీ నుంచి వచ్చిన సీబీఐ బృందాలు తనిఖీ చేపట్టాయి. విజయవాడ, చెన్నై, బెంగుళూరు, భోపాల్, సంబల్ పూర్, బిలాస్ పూర్, గౌతమ బుద్ధ నగర్, న్యూఢిల్లీలోని 20చోట్ల న్యాక్ బృంద సభ్యుల నివాసాలు, కార్యాలయాల్లో శనివారం ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. రూ.37 లక్షల నగదు, ఆరు ల్యాప్ టాప్ లు, ఒక ఐఫోన్, 16ప్రో స్వాధీనం చేసుకున్నాయి.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

### -తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజు హెచ్చరించారు. ఆదివారం తాడేపల్లిలోని పలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై తాడేపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. పలువురు మద్యం ప్రియులు బహిరంగ ప్రదేశాల్లో గుంపులు గుంపులుగా మద్యం సేవించడం వల్ల స్థానికంగా ఉండే



ప్రజలకు ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో పోలీసులు ఈ ప్రత్యేక దాడులు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని కౌన్సెలింగ్ చేసి మరొకసారి బహిరంగంగా మద్యపానం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినట్లు సిఐ కళ్యాణ్ రాజు తెలిపారు.

## రాష్ట్ర మహాసభలకు తరలి వెళ్లిన టూ వీలర్ మెకానిక్ లు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ జింఖానా గ్రౌండ్లో ఆదివారం జరిగిన టూ వీలర్ మెకానిక్ ల రాష్ట్ర మహాసభలకు మంగళగిరి నగరానికి చెందిన మెకానిక్ లు ర్యాలీగా తరలి వెళ్లారు. మంగళగిరి



శ్రామికుల టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు షేక్ సలీం, టీవీ సుబ్బారావు, బాపనపల్లి వాసు, ఏడుకొండలు, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, ప్రెసిడెంట్ ప్రభాకర్, సెక్రటరీ వీరాంజనేయులు, కోశాధికారి శంకర్, గౌస్ అజయ్ తదితరులు రాష్ట్ర మహాసభకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

## స్టాండింగ్ కమిటీ ఎన్నికలు సజావుగా నిర్వహిస్తాం

### - ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

నగర పాలక సంస్థ లో సోమవారం జరగనున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికలు పక్కాగా, సజావుగా నిర్వహించాలని, ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఉదయం కమిషనర్ ఎన్నికల అధికారి నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు ఇతర అధికారులతో కలిసి సోమవారం నిర్వహించనున్న స్టాండింగ్ కమిటి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.తొలుత ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూచిక బోర్డులు, పోలింగ్ కేంద్రం నందు ఏర్పాటు చేసిన పోలింగ్ కంపార్ట్ మెంట్, బ్యాలెట్ బాక్స్, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్టాండింగ్ కమిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. పోలింగ్ సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యి మధ్యాహ్నం 3 గంటలకు ముగుస్తుందన్నారు. ఓటు వేయుటకు వచ్చే కార్పొరేటర్లుకు మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని, లోపలకు వచ్చు సమయంలో నగర పాలక సంస్థ జారీ చేసిన ఐడెంటి కార్డులు విధిగా కలిగి ఉండాలని, ఫోన్లు, ఎలక్ట్రికల్ సంబంధిత వస్తువులు మరియు ఏ ఇతర సామగ్రిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడదన్నారు.

కార్పోరేటర్ల ఇతర వస్తువులు భద్రపరచుటకు నగర పాలక సంస్థ పార్కింగ్ నందలి పౌరసేవా కేంద్రం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్లోక్ రూమ్ నందు బద్రపరచుకోవాలన్నారు. పోలింగ్ సందర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయంలోకి ఇతర వాహనాలు పార్కింగ్ నిషేధించాడమైనదని, ఓటింగ్ కొరకు కార్యాలయానికి వచ్చే కార్పొరేటర్ల వాహనాలను గాంధి పార్క్ పార్కింగ్ నందు పార్కింగ్ చేయాలన్నారు. ఓటు



వేయుటకు వచ్చు కార్పొరేటర్లు నగర పాలక సంస్థ ప్రధాన ద్వారం నుండి ప్రవేశించి పోలీస్ తనిఖీ అనంతరం పోలింగ్ కేంద్రంలో వారి ఓటు వినియోగించుకొని, నగర పాలక సంస్థ పార్కింగ్ ద్వారం నుండి బయటకు వెళ్ళేలా ఏర్పాట్లు చేశామన్నారు. నగర పాలక సంస్థ ఉద్యోగులు విధిగా నగర పాలక సంస్థ గుర్తింపు కార్డుతో, వారికి కేటాయించిన విభాగాల్లోనే విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు సిబ్బంది ఉదయం 8 గంటలకల్లా గుర్తింపు కార్డుతో విధులకు హాజరుకావాలని, ఎన్నికల అధికారి తప్ప ఇతర ఎన్నికల సిబ్బంది ఫోన్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబ దదన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశ ద్వారానికి, బయటకు వెళ్ళు ద్వారాలకు ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మూడంచెల భద్రతతో పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి మరియు డి.సి 1 డి. శ్రీనివాసరావు, కౌన్సిల్ సెక్రటరి పి. శ్రీనివాసరావు, ఓటర్ల గుర్తింపు అధికారి, నగర పాలక సంస్థ మేనేజర్ షేక్ బాలాజీ బాషా, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మనాభరావు, ఎన్నికల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అవసరం






**గుంటూరు, మేజర్ న్యూస్ :**

శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ శ్యామలా నగర్ లో 50వ వార్షికోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా విచ్చేసిన రీజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎం. ఏ. క్యూ. జిలాని గారు మాట్లాడుతూ విద్యార్థి సమగ్ర వికాసానికి అందరూ తోడ్పడాలని క్రమశిక్షణతో కూడిన విద్యను విలువల తో, సంస్కృతి సంప్రదాయాలతో పాటు అందించినట్లయితే బాలలు భావిభారత పౌరులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఏ .ఎన్. యు. ప్రొఫెసర్ .పద్మావతి గారు, డైరెక్టర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ మాట్లాడుతూ పిల్లల అభిరుచిని తెలుసుకుని ఒత్తిడి లేని జీవన విధానాన్ని తల్లిదండ్రులు పిల్లలకు అందించాలని ,ఆటపాటలకు, పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.రెండో తరగతి వరకు ఎటువంటి పుస్తకాల సహాయం లేకుండా ,ఆటపాటలతో, పూర్వకాలంనాటి విద్యను కొనసాగిస్తున్న విద్యాసంస్థ బాల కుటీరని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన పద్ధతులలో పిల్లలకు అందేటట్లు తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని,




ప్రేమాభిమానాలను పంచాలని సి .ఏ .ఓ. దుర్గా రఘురాం గారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రావెల సాంబశివరావు గారు అధ్యక్షత వహించారు .విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగాదేవి గారు, జయ శ్రీ గారు ఆశీస్సులు, అభినందనలు బాలలకు అందజేశారు. ప్రిన్సిపల్ సుధా మాధవి గారు, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉండవల్లిలో శాకాహార ర్యాలీ




**తాడేపల్లి,మేజర్ న్యూస్:**

ధ్యాన, జ్ఞాన మహాయజ్ఞంలో భాగంగా ఆదివారం ఉండవల్లి సెంటర్ పిరమిడ్ ధ్యాన ఆశ్రమం ఆధ్వర్యంలో పురవీధుల్లో ధ్యానులు నినాదాలతో శాకాహార ర్యాలీ నిర్వహించారు. మంగళగిరి ధ్యాన పిరమిడ్ అధ్యక్షులు ఆకురాతి శంకరరావు మోక్ష ధ్యానం, శాకాహారంపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. శాకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా ఉండవచ్చున్నారు. తాడేపల్లిలో ధ్యానం చేసేందుకు పిరమిడ్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధ్యాన పిరమిడ్ ప్రతినిధులు సాయిరాం, ఝాన్సీ, రామారావు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ ఉజ్జీవ సభల పోస్టర్ ఆవిష్కరణ



**మంగళగిరి,మేజర్ న్యూస్:**

నగరంలోని పార్కు రోడ్డు ఇమ్మానుయేలు చర్చి ఆవరణలో చర్చి పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం రక్షణ ఉజ్జీవ సభల పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రవి ప్రకాష్ మాట్లాడుతూ ఈనెల 17, 18,19 తేదీలలో నగరంలోని పార్కు రోడ్ ఇమ్మానుయేలు చర్చి ఆవరణలో రక్షణ ఉజ్జీవ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలకు ప్రసంగీకులుగా రెవ బి థాంప్సన్, దైవజనులు కె జయకుమార్, పాస్టర్ యం జాన్ వెస్లీ విచ్చేయుచున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని సురేష్ , గుడిపాటి సునీల్ , గుర్రాల దేవ రాజు , కాలింత అచల రాణి , పాక మరియమ్మ , అత్యాల ఆలీసమ్మ , నన్నపనేని విమలమ్మ , కోట శాంత కుమారి , ఆలా శ్రీను , గడ్డం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు



**మంగళగిరి,మేజర్ న్యూస్:**

మంగళగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని శ్రీ వైష్ణవి వైదేహి కళ్యాణ మండపంలో జనసేన పార్టీ నాయకులు వల్లంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జనసేన పార్టీలో మంగళగిరి మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు పొందిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి జనసేన నాయకుడిగా వల్లంశెట్టి నాగేశ్వరరావు ఎదిగిన తీరు ఎంతో హర్షణీయమని, పార్టీ కోసం ప్రజల శ్రేయస్సు కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తారో వారికి క్షేత్రస్థాయిలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీని బలోపేతం చేసుకుంటూ ఇచ్చిన బాధ్యతలను సవ్యంగా నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తుని అందించే దిశగా అడుగులు వేస్తున్నామని, అందులో భాగంగా మెరుగైన వైద్య సేవలకై మెడికల్ సర్వీస్ లను మరింత పెంచడంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తూ పేద ప్రజల అభ్యున్నతికై తన వంతు తోడ్పాటును అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, అధికార ప్రతినిధి శివ పార్వతి, ఐటీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, ఎంటిఎంసి అధ్యక్షుడు మునగపాటి వెంకట మారుతీ రావు, పట్టణ అధ్యక్షుడు షేక్ కైరుల్లా, మండల అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, పర్వతం మధుసూదన్ రావు, బేతపూడి విజయ శేఖర్ లను ఘనంగా సత్కరించారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

## పట్టణ ఎస్ఐ వి శ్రీహరిబాబు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనాన్ని నడపాలని పట్టణ ఎస్ఐ వి శ్రీహరిబాబు అన్నారు. పట్టణ సీఐ డి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ ఎస్ఐ వి శ్రీహరిబాబు నగరంలోని రాజీవ్ సెంటర్ లో ద్విచక్ర వాహన తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 25 మంది ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీ హరిబాబు మాట్లాడుతూ కొంతమంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్నారని అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రతా దృష్ట్యా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదివారం తాడేపల్లి లో పర్యటించారు. సీఎం రూట్ మ్యాప్ ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉండవల్లి లోని చంద్రబాబు నివాసం నుంచి రాష్ట్ర పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ సెక్యూరిటీ పాయింట్స్, సీసీ కెమెరాలను ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ, తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
మీ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

# కోళ్ళు, చేపల అనధికార విక్రయాల పై కఠిన చర్యలు తీసుకుంటాం

## నగర కమీషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ,**

గుంటూరు నగరంలోని రోడ్ల పై నాటు కోళ్ళు, చేపల అనధికార విక్రయాల పై ప్రజారోగ్యం దృష్ట్యా కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఆదివారం నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు బృందాలుగా ఏర్పడి నగరంలోని చుట్టుగుంట, నల్లపాడు రోడ్డు,మిర్చియార్డ్, ఆర్.టి.ఓ ఆఫీసు, గుజ్జనగుండ్ల, అమరావతి రోడ్డు, పట్టాభిపురం ప్రాంతాలలో రోడ్ల పై అనధికారికంగా చేపలు, నాటుకోళ్ళు, మేకలను వధించి విక్రయిస్తున్న వారిని గుర్తించి వారి పై దాడులు నిర్వహించి వాటిని తొలగించి, అపరాధ రుసుము క్రింద 12,500 రూపాయలను విధించామని తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో ఎక్కడైనా అనధికారికంగా నాటుకోళ్ళు, చేపలు, మాంసం విక్రయాలు జరుపు వారిపై కఠిన చర్యలు, భారీమొత్తంలో అపరాధ రుసుము విధించుటయే కాక వారి పై చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకొనుట జరుగుతుందని హెచ్చరించారు. నగరంలో మాంసం విక్రయాలు జరుపు యజమానులు సంబంధిత డాకుమెంట్స్ అందజేసి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పొంది వ్యాపారం నిర్వహించుకోవాలని, లైసెన్స్ లేని వారి షాపులను సీజ్ చేయుట జరుగుతుందని తెలిపారు. నగరంలో అనధికార మాంస విక్రయాలను అరికట్టుటకు నగర పాలక సంస్థ శానిటరీ ఇన్స్పెక్టర్లు బృందాలుగా ఏర్పడి సదరు షాప్ ల పై దాడులు నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. మాంసం విక్రయించు షాపుల యజమానులు షాపు చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మాంసం పై దుమ్ము, ధూళి పడకుండా మెస్‌లను కట్టి ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని తెలియ చేశారు. అంతేకాక శుభ్రత పాటించని షాపుల పై ఎప్పటి కప్పుడు దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. సదరు కార్యక్రమంలో యం.హెచ్.ఓ డాక్టర్ రవిబాబు, వెటర్నరి డాక్టర్ వెంకటేశ్వర్లు, యస్.యస్ ఆనందకుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్ శ్రీనివాస్, నాగేశ్వర రావు, రాము, దాస్ ఇతర ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిబాబా మందిర వార్షికోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

## -70వేల మంది భక్తులకు అన్నదానం

## -ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం



**మంగళగిరి,మేజర్ న్యూస్:**

మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధి పెదవడ్లపూడిలో వేంచేసి ఉన్న భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం 19వ వార్షికోత్సవ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం తెలిపారు. ఆదివారం ఆయన బాబా మందిరంలో పూర్తయిన వార్షికోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాతూరి నాగభూషణం మాట్లాడుతూ... సోమవారం భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడో తేదీ ఉదయం ఐదు గంటలకు బాబా వారికి కాకడ హారతి, ఆరుగంటలకు పాలాభిషేకం, ఎనిమిది గంటలకు అన్నాభిషేకం , తొమ్మిది గంటలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, 10 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సినీ సంగీత గాయని గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ షో కళాకారులచే హాస్య వల్లరి, డూప్ స్టార్స్, మ్యాజిక్ షో వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా 70 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు విచ్చేసి బాబా వారిని దర్శించుకోనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి సేవలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కావాలని పాతూరి నాగభూషణం కోరారు.

# చంద్రబాబు కృషి, మోదీ సహకారంతోనే రాష్ట్రానికి నిధులు: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**



కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులపై హర్షం వ్యక్తం చేసిన చీఫ్ విప్ ఎన్డీయే బంధం, సీఎం చంద్రబాబు కృషి, రాష్ట్రం పట్ల ప్రధాని మోదీ ప్రత్యేక ఆదరణ బడ్జెట్ కేటాయింపుల రూపంలో మరోసారి స్పష్టంగా కనిపించిందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కూటమిపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న అపారమైన నమ్మకం, అందించిన అఖండ విజయం కేంద్ర నుంచి నిధుల రూపంలో వరదగా తిరిగి వస్తోందన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన బడ్జెట్‌లో, ఈ బడ్జెట్‌లో కూడా రాష్ట్రం పేరు పెట్టి మరీ ప్రత్యేక కేటాయింపులు ఇవ్వడం, ప్రాజెక్టుల వారీగా నిధులు ఇవ్వడం పట్ల కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు గతేడాది ఇచ్చిన రూ. 5,512 కోట్ల కంటే రూ.424 కోట్లు అదనంగా రూ.5936 కోట్లు ఇవ్వడం రాష్ట్ర జీవనాడి పూర్తిపై ఆశలు, నమ్మకాన్ని కలిగించిందన్నారు. ఎన్డీయే కొత్త ప్రభుత్వంలోనే పోలవరం తాజా డీపీఆర్ ఆమోదించారన్న జీవీ.. తద్వారా రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు వచ్చిన నిధుల్లో ఇవే అత్యధికం అన్న ఆయన ప్యాకేజీలో భాగంగా అడ్వాన్స్ కూడా ఇవ్వడంతో ఇప్పటికే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అదే సమయంలో విశాఖకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ప్యాకేజీని అమల్లోకి తేవడం రాష్ట్రంలో, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఇటీవల ప్రకటించిన 11,917 కోట్లు ప్యాకేజీని నిజం చేస్తూ పాత బడ్జెట్‌లో కేటాయింపుల్ని 620 కోట్ల నుంచి 8వేల 622 కోట్లకు పెంచడం, కొత్త బడ్జెట్‌లో 3,295 కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు, పీఎం మోదీ సంకల్పం కారణంగానే సాధ్యమైందన్నారు. బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించిన జల్‌జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రానికి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటీవలే అందుకు సంబంధించి రాష్ట్రం తరపున రూ.70వేల కోట్లు కావాలని ప్రతిపాదనలు ఇచ్చిన నేపథ్యంలో సింహ భాగం మేలు జరిగే అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ఎంపీలు ముందు నుంచి రంగాలు, శాఖల వారీగా శ్రద్ధ తీసుకుని ప్రయత్నాలు చేయడం కారణంగా గత బడ్జెట్ కేటాయింపులు, ప్రకటల్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఆర్థికమంత్రి చెప్పడం కూడా రాష్ట్రానికి మంచి పరిణామంగా పేర్కొన్నారు. ఇవి కాకుండా మౌలిక సదుపాయల కల్పనకు కేంద్రం ప్రకటించిన రూ.1.5లక్షల కోట్ల ప్యాకేజీలో ఏపీకి మంచి నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పరోక్షంగా అమరావతి, మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, వ్యవసాయం, విద్య రంగాల్లో భారీగా నిధుల రాకకు అవకాశం ఉందని... ఆ మార్గాల్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.

# వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి జ్యోతి ఊరేగింపు



**మాచవరం మేజర్ న్యూస్**

మాచవరంలో సారంగపల్లి కొండ స్వామి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల దివ్య జ్యోతి ఊరేగింపు కార్యక్రమం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారిని అమ్మవారిని ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసి గ్రామములో మాల ధరించిన తిరుపతమ్మ స్వాములు భజనలు కోలాటం చేసు కుంటూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి జ్యోతిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి హారతులు అందజేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన టిడిపి ఆర్యవైశ్య నాయకులు, పల్నాడు జిల్లా మిర్చి ఎగుమతి అసోసియేషన్ ప్రెసిడెంట్ చిట్టిపోలు నరసింహారావును తిరుపతమ్మ స్వాములు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాల ధరించిన తిరుపతమ్మ స్వాములు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి నామాల విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి...

## - బీజేపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.హనుమంతరావు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

శ్రీ వెంకటేశ్వర స్వామి నామాల విగ్రహాన్ని" ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని పెదకూరపాడు అసెంబ్లీ, క్రోసూరు మండలం క్రోసూరు గ్రామ శివారులో "శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి" ఆలయంలో వెంకటేశ్వర స్వామి నామాల విగ్రహాన్ని, శివలింగాన్ని ధ్వంసం చేసినటువంటి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతనబోయిన హనుమంతరావు డిమాండ్ చేశారు.

పిడుగురాళ్ల పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఉన్నటువంటి సామరస్య పూరితమైనటువంటి వాతావరణాన్ని చెడగొట్టటానికి కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి సంఘటనలను ప్రోత్సహిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి సంఘటనలు వెనుక ఎవరున్నారో తేల్చి చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కట్టమూరి ఉమామహేశ్వరరావు, పిడుగురాళ్ల మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్ ఉడతా కోటేశ్వరరావు, ఆలేటి ప్రసాద్, శ్రీనివాస్ నాయక్, ఆయుబ్ ఖాన్, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల కార్యకలాపాలను కట్టడి చేస్తాం

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరిక**

**కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎస్పీ**

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్**

షీటర్ల కార్యకలాపాల కట్టడికి పోలీసులు నిర్వహిస్తున్న కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ప్రక్రియను గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదివారం స్వయంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ(క్రైమ్స్) కె .సుప్రజ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 5 గంటల నుండి అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శారదా కాలనీలోని 20వ లైను నుండి 30వ లైన్ల వరకు మొత్తం 11 లైన్లలో కార్డెన్, సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు, పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల గృహాల్లో తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పదంగా ఉన్న వాహనాల వివరాలు, వ్యక్తుల వివరాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తనిఖీ చేయడం జరిగింది. త్రినేత్ర ఈ అప్లికేషన్ సహాయంతో వాహనాల నంబర్లను తనిఖీ చేయడం ద్వారా ఆ వాహనాలు ఎవరివో...?, ఎక్కడివో...? నిజమైన వాహనదారులు ఎవరో...? అని నిర్ధారించడం జరిగింది.మొబైల్ స్కానింగ్ పరికరాలు ఈ అప్లికేషన్ ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను తనిఖీ చేసి వారిపై ఏవైనా కేసులు ఉన్నాయా...?, ఇంతకు ముందు ఏఏ నేరాలకు పాల్పడినారు..?, ఏవైనా నేరాలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్నారా...?, కోర్టు కేసుల విచారణకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నారా...?, వారి అసలు చిరునామా ఏది...? మొదలగు పలు కోణాల్లో తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో రౌడీషీట్లు, అనుమానాస్పద షీట్లు ఉన్న వ్యక్తుల గృహాలకు వెళ్లి వారు స్థిరంగా ఈ గృహంలోనే ఉంటున్నారా...? లేదా వేరే ఏదైనా ప్రాంతంలో ఉంటూ అప్పుడప్పుడూ ఇక్కడికి వచ్చి వెళ్తున్నారా...?, ప్రస్తుతం ఏమి చేస్తున్నారు...?, వారి నడవడిక, జీవనశైలి ఏ విధంగా ఉన్నది...?, కోర్టు కేసుల విచారణకు సక్రమంగా హాజర వుతున్నారా...?, ఈ మధ్యకాలంలో ఎక్కడైనా ఏవైనా నేరాలకు పాల్పడినారా...? మొదలగు పలు కోణాల్లో తనిఖీ చేసి, విచారించడం జరిగింది. ఈ కార్డన్, సెర్చ్ ప్రక్రియలో వీడియో గ్రఫీ, బాడీ వోర్న్ కెమెరాలతో రికార్డు చేస్తూ రౌడీషీటర్ల ఇళ్లను, గంజాయి కేసుల్లో ముద్దాయిల ఇళ్లను తనిఖీ చేసి, సుమారు 20 మంది అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలు సేకరించడం జరిగింది. సరైన పత్రాలు, అసలు పత్రాలే లేని 43 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను స్వాధీనం చేసుకొని వాటిని తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు సమర్పిస్తే వాటిని తిరిగి అప్పగిస్తామని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో తెనాలి, మంగళగిరి, తాడేపల్లి మొదలగు ప్రాంతాల్లో కూడా ఈ కార్డన్, సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తామని, గంజాయి నిర్మూలన, రౌడీ షీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు.అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్టవేసేందుకు గుంటూరు పోలీస్ తరపున గట్టి ప్రణాళిక రూపొందించామని, దీనిలో భాగంగా కార్డెన్, సర్చ్ నిర్వహించామని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీ (క్రైమ్స్) K.సుప్రజ ,ప్రొబేషనరీ ఐపిఎస్ మిస్ దీక్ష ఐపిఎస్ ,వెస్ట్ డీఎస్పీ అరవింద్ , సౌత్ డీఎస్పీ భానోదయ , సిసిఎస్ డీఎస్పీ శివాజీ రాజు , అరండల్ పేట సీఐ వీర స్వామి ,పలువురు సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పమిడిపాడులో వైభవంగా తులసీమాత ప్రతిష్ఠ మహోత్సవం



**వినుకొండ మేజర్ న్యూస్**

శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ లీలావతి ప్రత్యేక పూజలునూజెండ్ల మండలం పమిడిపాడులో తులసీమాత ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ లీలావతి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కూడా పాల్గొన్నారు. అమ్మవారికి పూజల అనంతరం అర్చకులు వారందరికీ వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ సతీమణి లీలావతి మాట్లాడుతూ అందరికీ మేలు జరగాలని, జీవీ ద్వారా... ప్రభుత్వం ద్వారా... తమ సంస్థలు, శివశక్తి ఫౌండేషన్ ద్వారా స్థానికంగా చేయూత లభించాలనే ప్రార్థించినట్లు తెలిపారు.

## రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు

**డిప్యూటీ తహసిల్దార్ స్రవంతి**



మాచవరం, మేజర్ న్యూస్

మండలంలో ఫిబ్రవరి ఒకటో తేదీన పంపిణీ చేస్తున్న రేషన్ ప్రక్రియను నేరుగా డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి పరిశీలించారు . ఈ సందర్భంగా డి.టి స్రవంతి మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అవతల జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు హెచ్చరించారు. మాచవరంలో రేషన్ పంపిణీని ఆమె పరిశీలించారు. నేరుగా రేషన్ లబ్ధిదారులను పంపిణీ కార్యక్రమం పై అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి వెంట వీఆర్వోలు ఎం శ్రీలక్ష్మి రెవెన్యూ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి దేవి సమేత త్యాగేశ్వర స్వామి సేవ క్షేత్ర దేవస్థానము 11వ వార్షికోత్సవం

పిడుగురాళ్ల,మేజర్ న్యూస్ :గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణం 12వ వార్డు(బ్రహ్మానంద రెడ్డి కాలనీ) నందు కొలువైయున్నశ్రీ పార్వతీదేవి సమేత త్యాగేశ్వర స్వామి శైవ క్షేత్ర దేవస్థానము 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జి మొగిలి ఏడుకొండలరావు,పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని రామచంద్రరావు, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి జొన్నలగడ్డ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లి చెన్నారావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ , టీడీపీ సీనియర్ నాయకులు బొల్లా శీను,సజ్జా మల్లికార్జునరావు, 13,14వ వార్డు ఇంచార్జి సుతారు నాగమల్లేశ్వరావు, రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు నడికుడి వెంకటేశ్వరావు, 6వ వార్డు ఇంచార్జి బిజ్జిలి వెంకట్రావు,16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ,20వ వార్డు ఇంచార్జి గోళ్ళ కిరణ్ కుమార్ 23వ వార్డు ఇంచార్జి బత్తుల చిన్న వెంకటేశ్వర్లు,14వ వార్డు సీనియర్ నాయకులు గుదే కృష్ణ,14వ వార్డు 296 బూత్ కన్వీనర్ జువ్వినబోయిన రామారావు, 297 బూత్ ఇంచార్జి బట్టికాల వెంకటేశ్వర్లు, 299బూత్ కన్వీనర్ కుంచెపు శ్రీనివాసరావు, 3వ వార్డు అధ్యక్షుడు వాయిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన పారా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 7వ పారా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు మంగళగిరిలోని 6వ ఏ.పి.ఎస్.పి. బెటాలియన్ గ్రౌండ్ లో ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా హాజరైన స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్, వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్ పి.ఎస్. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తో కలిసి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాప్ ఎం.డి. గిరీష్ మాట్లాడుతూ పారా క్రీడాకారుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు, వారిలో దాగి వున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులను ముఖ్య అతిధి గిరీష్ సర్టిఫికెట్, మెడల్స్, నగదు బహుమతిని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి రామస్వామి, ట్రైన్ ట్రస్ట్ సంస్థ నేషనల్ హెడ్ ప్రియారంజన్ బీదర్, పారా స్పోర్ట్స్ ఫిజియోతెరఫిస్ట్ డాక్టర్. శ్రీ కృష్ణ చైతన్య,, గుంటూరు పారా స్పోర్ట్స్ అధ్యక్షులు ఎల్లయ్య, తో పాటుగా అన్ని జిల్లా ల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో వినుకొండ యువకులు దొంగతనాలు

**వినుకొండ మేజర్ న్యూస్**

ప్రకాశం జిల్లా అద్దంకి, బల్లికురవ ప్రాంతాల్లో పలు దొంగతనాలు జరిగాయి.. ఈ దొంగతనాలను చేదించాలని పోలీసులు ఛాలెంజ్ గా తీసుకుని సఫలం అయ్యారు... పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ, బొల్లాపల్లి, నూజండ్ల, ప్రాంతానికి చెందిన 8 మంది యువకులు విలాసాలకు, వ్యసనాలకు అలవాటు పడి డబ్బులు సంపాదించాలనే ధ్యేయంతో ప్రకాశం జిల్లాలోని అద్దంకి, బల్లికురవ ప్రాంతాల్లోని మద్యం షాపుల్లో దొంగతనాలకు పాల్పడి లక్షలాది రూపాయల విలువ చేసే మద్యం సీసాలు దొంగతనం చేసి వాటిని తక్కువ ధరకు అమ్ముకొని, వచ్చిన డబ్బులతో విలాసాలకు పాల్పడుతున్నారని తెలిపారు... దొంగిలించిన మద్యం సీసాలను చోరీకి పాల్పడిన యువకులు కొంత స్నేహితులకు, బంధువులకు ఉచితంగా పంపిణీ చేశారు... మిగిలిన మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# ఆకలేస్తోందని అడిగితే... అట్లకాడతో వాతలు పెట్టిన అమ్మ

## వివాహేతర బంధానికి అడ్డుగా ఉందని... పేగు బంధాన్ని వేధిస్తున్న కర్కోటకపు తల్లి.

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

చిన్న దెబ్బ తగిలితేనే అమ్మా అని కేక వేస్తాం.గాయం చూసిన తల్లి తల్లడిల్లిపోతుంది. బిడ్డను ఒడిసిపట్టుకుని ఓదారుస్తుంది. అలాంటి అక్కున చేర్చుకునే అమ్మే గాయపరిస్తే..., వివాహేతర సంబంధం కోసం పేగు బంధాన్నే వేదిస్తే... పాపం ఆ చిట్టి తల్లి ఇంకెవరికి చెప్పుకోవాలి. ఆ అమ్మను ఏమనాలి.అక్రమ బంధానికి అడ్డుగా ఉందని కన్న కూతురిని అట్లకాడతో వాతలు పెట్టి వేధిస్తున్న మానవత్వం మరచిన మాతృమూర్తి కథనం ఇది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....





పట్టణంలోని సుగాలి కాలనీలో నివాసముంటున్న మాధవి భర్త నాలుగేళ్ల కిందట చనిపోయాడు. ఆమెకు ఆరేళ్ల కుమార్తె ఉంది. శివపార్వతి అనే మహిళ ఇంట్లో అద్దెకు ఉంటోంది. మాధవి ఓ వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుండగా, ఆమెకు శివపార్వతి సహకరిస్తోంది. ఆ బంధానికి బిడ్డ అడ్డుగా ఉందని భావించిన మాధవితో పాటు శివపార్వతి బాలికను చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఐదు రోజులుగా అన్నం పెట్టలేదు. ఆకలేస్తుందని అడిగితే అట్లకాడతో వాతలు పెట్టారు. తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్న ఆ చిన్నారి చెత్త కుప్ప దగ్గర ఆహారం ఏరుకుంటుండగా చూసిన స్థానికుడొకరు.. 1098కి ఫిర్యాదు చేశారు. ఆ బాలిక స్థానికునికి చెప్పిన వివరాల ప్రకారం.. వెంటనే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ ఆ పాపను తీసుకుని వారి ఇంటికి వెళ్లారు. వీరి రాకను చూసిన శివపార్వతి.. వారి పైకి పెంపుడు కుక్కను ఉసిగొల్పింది. మాధవికి పెళ్లే కాలేదని,ఆమెకు కూతురు ఎక్కడిదని బుకాయించింది. తర్వాత వారిద్దరిని పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించడంతో దుస్తులు పెట్టే ర్యాక్‌లో పాపను దాచిపెట్టానని శివపార్వతి చెప్పింది. పోలీసులు వెళ్లి ఆ పాపను కాపాడి స్టేషన్‌కు తరలించారు.బాలిక శరీరంపై ఉన్న వాతలు, దెబ్బలు చూసిన పోలీసులు, ఐసీడీఎస్ సిబ్బంది విస్మయం చెందారు.బాలికను నరసరావుపేటలోని శిశుగృహనికి కు తరలించారు. ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో గుంటూరు సమగ్ర వైద్యశాలకు ఆ చిన్నారిని తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆలపాటి విజయానికి కలిసి పని చేద్దాం

## కాపు విద్యావంతుల పిలుపు

**తెనాలి, మేజర్ న్యూస్**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాపుసంఘీయ విద్యావంతులు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కలిసి పని చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్జీవో కళ్యాణమండపంలో ఆదివారం కాపు సామాజిక వర్గ విద్యావంతుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సామాజిక సేవాభిలాషి తన్నీరు శ్రీనివాస్ బాబు అధ్యక్షత వహించిన సభలో కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేశానని ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా తన విధానం ఉంటుందన్న విషయాన్ని స్పష్టం చేశారు.సందర్భాను సారంగా ప్రజా ప్రయోజన నిర్ణయాలకు కట్టుబడి ఉంటా అన్నారు. పలువురు కాపు సంఘీయ నాయకులు, కృష్ణ గుంటూరు, జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో జనసేన నాయకులు తోటకూర వెంకట రమణారావు , బిజెపి నాయకులు కటారి వాసుదేవ నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు తాడి బోయిన హరిప్రసాద్, గోపాలం నాగేశ్వరరావు , డిఎల్ కాంతారావు, పసుపులేటి శ్రీను, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదల కోటేశ్వరరావు, కమ్మెల రజిని, హరిదాసు గౌరీ శంకర్, బోయిన శివ శంకర పద్మారావు, గ్యాలం వేణు, తదితర కాపు సంఘీయ నాయకులు, విద్యావంతులు, మేధావులు పాల్గొన్నారు.

# భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి కళ్యాణ వేడుకలు

**మాచవరం, మేజర్ న్యూస్**

. మాచవరంలో భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి 45వ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కలిసి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఒక్కపొద్దున్న పద్మశాలి సంఘం యువకులు ఆయుధాలు చేతబట్టి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు అలాగే పులి వేషధారణలో డాన్సులు చేస్తూ మంగళ వాయిద్యాలతో జెండాలు చేత పట్టుకొని స్వామివారి దేవస్థానం నుండి బస్టాండ్ సెంటర్ మీదగా ర్యాలీ నిర్వహించారు. నాలుగవ తేదీన మిషన్ బావి సెంటర్లో భద్రావతి సమేత భావన రుషి స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం అధ్యక్షులు పులిపాటి చిన్న భాస్కరరావు తెలిపారు రాత్రికి గ్రామంలో ప్రభ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం పెద్దలు చిన్నారులు మహిళలు పాల్గొన్నారు


విలేకరులు కావలెను

సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

సంక్రాంతి శుభాకాంక్షలు..

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) - బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు - గుంటూరు జిల్లా ఇన్‌చార్జి - సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) - స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి (కన్నల్) - నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |